

రాయలసీమ దరువు

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

APTEL/26/A7874

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | బుధవారం 30 సెప్టెంబరు 2026 | సంపుటి : 01, సంచిక : 10 | పేజీలు : 04, వెల రూ.2

పవన్ కల్యాణ్‌పై చంద్రబాబు ప్రశంసల వర్షం.. ఉద్యమ స్ఫూర్తితో పల్లెల అభివృద్ధి!



ఉద్యమ స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తున్న పవన్‌కు సీఎం అభినందనలు

గత ప్రభుత్వం ఐదేళ్లలో 880 కి.మీ. సీసీ రోడ్లు వేస్తే, కూటమి రెండేళ్లలో 6500 కి.మీ. వేసింది

పంచాయతీరాజ్ శాఖలో 10 వేల మందికి పదోన్నతులు కల్పించామని వెల్లడి

కూటమి ప్రభుత్వంపై ప్రజల నమ్మకం పెరిగిందని, పంచాయతీ ఎన్నికల్లో గెలుపు ఖాయమని ధీమా

అమరావతి: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వ పటిమపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసల వర్షం కురిపించారు. పల్లె పండుగ-3.0 కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఆయన, పవన్ కల్యాణ్ ఒక ఉద్యమ స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ పల్లెల ప్రగతిలో తనదైన మిగతా..2లో

నోరు అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో కొట్టిస్తాం



వర్గ విభేదాలను పక్కన పెట్టి పార్టీ కోసం పని చేయాలని, కొంతమంది నేతలు నోరు హద్దులో పెట్టుకోవాలని ఎమ్మెల్యే కొండా సురేఖ హితవు పిలికారు. ఇష్టానుసారం మాట్లాడితే మహిళలతో చిత్తుచిత్తుగా కొట్టిస్తామని హెచ్చరించారు.

హైదరాబాద్: మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ స్పష్టం చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని క్యాంపు కార్యాలయంలో అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రూ.60 లక్షలు విలువ చేసే చెక్కులను 111 మంది లబ్ధిదారులకు అందించారు. మిగతా..2లో

పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల రూపురేఖలు మరింత మారుతాయి



- నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం రామాపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.
- పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి : పల్లె పండుగ 3.ా ద్వారా గ్రామాల రూపురేఖలు మరింత మారుతాయని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పనుల నాణ్యతపై ప్రజల భాగస్వామ్యం కావాలని పవన్ పిలుపునిచ్చారు. ఎక్కడైనా అనుమానం వస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు.

టెక్నాలజీ శక్తిని ఎవరూ మర్చిపోకూడదు

- విజయవాడ వేదికగా మిషన కర్మయోగిపై దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ కార్యశాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.
- 'సాధనా శృంఖల' పేరుతో నేటి నుంచి రెండు రోజులపాటు ఈ సదస్సు జరగనుంది.

ఏ ఫైల్ స్థితి ఏంటో నేను తెలుసుకోగలను: చంద్రబాబు



అమరావతి:: రీల్స్ కోసం కాకుండా దేశ భవిష్యత్ కోసం నైపుణ్యాలు పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. భారత్ అగ్రస్థానానికి ఎదగాలంటే యువత ఆకాంక్షలకు అనుగుణంగా పాలనా వ్యవస్థలు పని చేయాలని స్పష్టం చేశారు. ఏపీలో అమలు చేస్తున్న రియల్‌టైమ్ గవర్నెన్స్, డేటా లేక్, ఈ-ఫైలింగ్ వ్యవస్థలతో జరుగుతున్న మార్పులను వివరించారు. ప్రభుత్వ విధానాలను టెక్నాలజీకి అనుసంధానిస్తే ప్రజాసేవల నాణ్యత పెరుగుతుందన్నారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ నిర్వహించిన మిషన్ కర్మయోగి వర్క్‌షాప్‌లో సీఎం పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో సామర్థ్య, పరిపాలనా నైపుణ్యాల పెంపే లక్ష్యంగా కేంద్రం అమలు చేస్తున్న మిషన్ కర్మయోగిపై దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ కార్యశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడ వేదికగా 'సాధనా శృంఖల' పేరుతో నేటి నుంచి రెండు రోజులపాటు జరిగే సదస్సుకు మన రాష్ట్రంతోపాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, ఒడిశా నుంచి అధికారులు, భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపరిచేలా ఈ సదస్సులో ప్రభుత్వ శిక్షణ సంస్థల సామర్థ్యం పెంపు, ఉద్యోగుల మిగతా..2లో

రాష్ట్రంలో పటిష్ఠ శాంతిభద్రతల వల్లే పెట్టుబడులు వస్తున్నాయి



- శ్రీకాకుళంలో కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొన్న అచ్చెన్నాయుడు
- గత 8 నెలల్లో 5,800 పోలీసు పోస్టులు భర్తీ చేశామని వెల్లడి
- మరో 1,156 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామన్న అచ్చెన్నాయుడు

అమరావతి : రాష్ట్ర ప్రగతికి శాంతిభద్రతలే పునాది అని, ఆంధ్రప్రదేశ్‌లో లా అండ్ ఆర్డర్ పటిష్ఠంగా ఉండటం వల్లే పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించగలుగుతున్నామని మిగతా..2లో

యురేనియం శుద్ధి నిలిపేతకు అంగీకారం.. అణు కార్యక్రమంపై మెట్టు దిగిన ఇరాన్?



- తమ ఆస్తులను విడుదల చేయడానికి అంగీకరిస్తేనే తాము యురేనియం శుద్ధి నిలిపివేస్తామని ఇరాన్ స్పష్టం చేసింది.
- మధ్యవర్తిత్వం వహిస్తోన్న ఖతార్, పాకిస్థాన్‌లు చర్చలను పునరుద్ధరించే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి.

ఢిల్లీ : అణు కార్యక్రమంపై ఇరాన్ ఓ మెట్టు దిగిందా? ఇకపై యురేనియం శుద్ధి నిలిపివేయడానికి సిద్ధమైందా? అంటే అవుననే అంటోంది తాజా నివేదిక.

ఉగ్రవాద నిరోధంలో రాజీ లేదన్న భారత్.. అమెరికాకు జైశంకర్ వార్నింగ్..!

- ఉగ్రవాదం విషయంలో భారత్ ఒక 'రెడ్ లైన్ గీసుకుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని వ్యాఖ్యానించారు.
- జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడు దేశం నుంచే మద్దతు అందుతోందని నిరూపించేందుకు భారత్ పదేపదే తగిన ఆధారాలను సమర్పించిందని



ఢిల్లీ : భారత్-అమెరికా సంబంధాలపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం పై భారత్ ఆందోళనలను భాగస్వామ్య దేశాలు గుర్తించకపోతే, అది ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని స్పష్టంచేశారు. ఉగ్రవాదం విషయంలో భారత్ ఒక 'రెడ్ లైన్ గీసుకుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ పట్ల అమెరికా సానుకూల ధోరణి కనబరుస్తున్న నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఉన్నతస్థాయి సమావేశాల మిగతా..2లో

మహిళలను ఇళ్లలో బంధించడం సమస్యకు పరిష్కారం కాదు

- మహిళలకు మరింత భద్రత కల్పించాలని నిరసనలు చేస్తున్న విద్యార్థులు
- వారికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- జెన్‌జీ యువతులు ఈ నిరసనల్లో పాల్గొనాలని పిలుపు



ఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలో మహిళల భద్రతను కోరుతూ విద్యార్థులు చేస్తున్న నిరసనలకు కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. యువతులు, ముఖ్యంగా జెన్‌జీకి చెందినవారు ఈ నిరసనల్లో భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలపై జరిగిన నేరాల కారణంగా మిగతా..2లో

సీడబ్ల్యూసీ సమావేశానికి ముందు కీలక నేతలతో రేవంత్‌రెడ్డి..



- ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశానికి ముందు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ కీలక నేతలతో భేటీ అయ్యారు.
- రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో చర్చలు జరిపినట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఢిల్లీ : కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి ముందు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నేతలతో భేటీ అయ్యారు. రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో అర్థవంతమైన చర్చలు జరిపినట్లు రేవంత్‌రెడ్డి సోషల్ మీడియాలో తెలిపారు. భారత్ సమస్యను అమెరికా అర్థం చేసుకోవాలి: విదేశాంగ మంత్రి..

దేవుడి పేరుతో రాజకీయాలు వద్దు

- దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్న పొన్నం
- ప్రతి ఒక్కరి విశ్వాసాలను గౌరవించడం మన సంస్కృతి అని వ్యాఖ్య
- ఆలయాల అభివృద్ధి ప్రభుత్వ బాధ్యత అని స్పష్టీకరణ



హైదరాబాద్: రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడి పేరును వాడుకోవడం సరికాదని, అది ఎవరికీ మేలు చేయదని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రతి వ్యక్తికి తమ తమ దేవతలపై విశ్వాసం ఉంటుందని, ఇతరుల నమ్మకాలను గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమని ఆయన పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలోని దేవాలయాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. వేములవాడ రాజన్న, భద్రాద్రి రాముడు, కొండగట్టు ఆంజనేయ స్వామి సహా అన్ని ఆలయాల పట్ల తనకు గౌరవం, విశ్వాసం ఉన్నాయని చెప్పారు. వ్యక్తిగతంగా తనకు శివుడు ఆరాధ్య దైవమని ఆయన పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాలను ప్రభుత్వం గౌరవిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు.

బొగ్గు కొనుగోలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టిన కేటీఆర్



- ★ ఇది మరో తుగ్లక్ నిర్ణయమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శ
- ★ చౌకగా లభించే సింగరేణి బొగ్గును కాదని విదేశీ బొగ్గు కొంటున్నారని ఆరోపణ
- ★ టన్నుకు రూ. 3,800 బదులు రూ.9,000 చెల్లిస్తున్నారని ఆగ్రహం
- ★ ఎవరి ప్రయోజనాల కోసం ఈ నిర్ణయమంటూ ఎక్స్‌లో కేటీఆర్ ప్రశ్న

హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం బొగ్గు కొనుగోలుపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. మిగతా..2లో

రాయలసీమ దరువు APTEL/28/A7874 www.royaleseemadaruvu.com తెలుగు దినపత్రిక

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో పటిష్ఠ శాంతిభద్రతల
వల్లే పెట్టుబడులు వస్తున్నాయి

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన కానిస్టేబుళ్ల పాసింగ్-అవుట్ పరేడ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. 10 నెలల కఠిన శిక్షణ పూర్తి చేసుకున్న 142 మంది నూతన కానిస్టేబుళ్లను మంత్రి అభినందించారు. పోలీసు వృత్తిలోకి అడుగుపెడుతున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు ఉద్యోగం కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని గుర్తుచేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పోలీసు నియామకాలపై మంత్రి కీలక ప్రకటన చేశారు. గత 8 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,800 పోలీసు పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. తాజాగా మరో 1,156 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వెల్లడించారు. ఇకపై ప్రతి ఏటా క్రమం తప్పకుండా పోలీసు నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు. నేరాల నియంత్రణకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు.

సీడబ్ల్యూసీ సమావేశానికి
ముందు కీలక నేతలతో రేవంత్‌రెడ్డి..

తెలంగాణ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అయితే సీడబ్ల్యూసీ సమావేశంలో దేశానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల వ్యవస్థపై కాంగ్రెస్ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు, ఎన్నికల జాబితాల అంశంతో పాటు దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అవసరమైన వ్యూహాలపైనా చర్చించే అవకాశం ఉందని సీఎం రేవంత్ తెలిపారు.

బొగ్గు కొనుగోలుపై
ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టిన కేటీఆర్

దీనిని కాంగ్రెస్ ప్రభుత్వపు మరో 'తుగ్లక్ నిర్ణయం'గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా 'ఎక్స్' ద్వారా ఆయన తన నిరసనను వ్యక్తం చేశారు. చౌకగా లభించే సింగరేణి బొగ్గును పక్కనపెట్టి, భారీ ధర వెచ్చించి విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడంపై కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి బొగ్గ టన్నుకు సుమారు రూ.3,800కే అందుబాటులో ఉండగా, విదేశాల నుంచి దాదాపు రూ.9,000 వెచ్చించి దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవడాన్ని ఆయన ఆక్షేపించారు. ఈ నిర్ణయం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయని, ఈ అదనపు భారాన్ని రాష్ట్ర ప్రజలపై ఎందుకు మోపుతున్నారని ఆయన ప్రశ్నించారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గ నిల్వలు తెలంగాణలో ఉన్నాయనే విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. గతంలో సింగరేణి సంస్థ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు సైతం బొగ్గును సరఫరా చేసిందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సింగరేణి బొగ్గుతోనే టీఎస్ జెన్‌కో నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరాను అందించిందని వివరించారు. రాష్ట్రంలోనే పుష్కలమైన వనరులు ఉండగా, వాటిని కాదని అధిక ధర చెల్లించి దిగుమతి చేసుకోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.

నోరు అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో కొట్టిస్తాం

ఈ సందర్భంగా నేతలకు కాంగ్రెస్ నేతలు, ప్రతిపక్ష నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

నోటిని అదుపులో పెట్టుకోవాలి

వర్గ విభేదాలను పక్కన పెట్టి పార్టీ కోసం పని చేయాలని, కొంతమంది నేతలు నోరు హద్దులో పెట్టుకోవాలని కొండా సురేఖ హితవు పలికారు. కొంతమంది నాయకులు హద్దు మీరి మాట్లాడుతున్నారని, నోరు అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో చిత్తుచిత్తుగా కొట్టిస్తానని హెచ్చరించారు. ఒక్కో మహిళ నలుగురిని కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా కొండా దంపతులను విమర్శించాలంటే నోటిని అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. కొండ అభిమానులను, కాంగ్రెస్ కార్యకర్తలను విమర్శించే వారు ఇకపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతిపక్ష నేతలు నాయకులు గాలిలో కత్తులు తిప్పుతున్నారని మండిపడ్డారు. వారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

కార్పొరేషన్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

మంత్రిగా ఉండడంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రజలకు దూరమైన విషయం వాస్తవమేనని అంగీకరించిన కొండా సురేఖ క్షేత్రస్థాయిలో పర్యటించి డివిజన్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని, ప్రభుత్వ ఫలాలను ప్రజల్లోకి తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లపై ఉన్న సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.


బీజేపీ సీఎంపై ఆప్ ఫైర్

అలాగే దేశ రాజధాని దిల్లీలో మహిళలు, విద్యార్థుల భద్రతపై ఆప్ సైతం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మహిళల భద్రత విషయంలో దిల్లీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించింది. "బీజేపీ మహిళా ముఖ్యమంత్రి వల్ల దిల్లీ ఏం సాధించింది? కల్కాజీ ఆలయం నుంచి తిరిగి వస్తుండగా 17 ఏళ్ల బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఎల్ఎస్ఆర్ వంటి ప్రతిష్టాత్మక కళాశాల కూడా ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాల్సి వస్తోంది. దిల్లీలో ప్రతిరోజూ బాలికలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయి. " అని దిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు.

ఉగ్రవాద నిరోధంలో రాజీ లేదన్న భారత్..
అమెరికాకు జైశంకర్ వార్నింగ్..!

అనంతరం న్యూయార్క్‌లో 'ఏషియా సొసైటీ' నిర్వహించిన కార్యక్రమంలో జైశంకర్ ప్రసంగించారు. దశాబ్దాలుగా పొరుగు దేశం ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా మార్చుకుని భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటోందంటూ పాకిస్తాన్ పేరును ప్రస్తావించకుండానే జైశంకర్ దుయ్యబట్టారు. అత్యంత కీలకమైన ఉగ్రవాద సమస్యపై మా భాగస్వామ్య దేశాల నుంచి సరైన అవగాహన, సానుభూతి లభించకపోతే అది కచ్చితంగా ఇబ్బందులకు దారితీస్తుందని అన్నారు. మా ప్రాథమిక ఆందోళనలను విస్మరిస్తే సంబంధాలపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. భారత్-అమెరికా సంబంధాలను ప్రభావితం చేసే అంశాల్లో వాణిజ్య, టారిఫ్ వివాదాలతోపాటు ఉగ్రవాదం కూడా ప్రధానమైనదని జైశంకర్ చెప్పారు. భారత్-అమెరికా బంధం భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నప్పటికీ, పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో వాస్తవిక దృక్పథంతో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పొరుగు దేశం నుంచే మద్దతు అందుతోందని నిరూపించేందుకు భారత్ పదేపదే తగిన ఆధారాలను సమర్పించిందని ఆయన గుర్తుచేశారు.

పవన్ కల్యాణ్‌పై చంద్రబాబు ప్రశంసల వర్షం..
ఉద్యమ స్ఫూర్తితో పల్లెల అభివృద్ధి!



ముద్ర వేసిందని పేర్కొంటూ, ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో మూడు పల్లె పండుగలను అత్యంత విజయవంతంగా నిర్వహించుకున్నాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని నిలబెడుతున్నాం. 2024 ఎన్నికల్లో ప్రజలు వేసిన ఓటు వృధా కాలేదని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం" అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పల్లెలు తీవ్ర విధ్వంసానికి గురయ్యాయని, కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేలేని దుస్థితి నుంచి నేడు పవన్ కల్యాణ్ గ్రామాలను అభివృద్ధి బాట పట్టించారని వివరించారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా ఆయన ఏకరువు పెట్టారు. సుమారు రెండున్నర దశాబ్దాల విరామం తర్వాత పంచాయతీరాజ్ శాఖలో 10 వేల మందికి పదోన్నతులు కల్పించామని, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4,136 కోట్ల విడుదల చేశామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మిస్తే, తమ ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే 6,500 కిలోమీటర్ల రోడ్లు వేసి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ప్రజాధనం దొంగల జేబుల్లోకి వెళ్లగా, నేడు అభివృద్ధి పనులు ప్రజల కళ్లకు కనిపిస్తున్నాయని విమర్శించారు. ఇదే ఉత్సాహంతో రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల రూపురేఖలు మరింత మారుతాయి

మొదటి పేజీ తరువాయి



అభివృద్ధి పనులు సక్రమంగా, నాణ్యతగా జరిగేలా చూడటం, ప్రశ్నించడం ప్రభుత్వంతోపాటు ప్రజల బాధ్యత అని పవన్ అన్నారు. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం రామాపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. రాష్ట్రంలోని 161 గ్రామీణ నియోజకవర్గాల్లో డొంక రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని ప్రజలు కూడా పరిశీలించాలని కోరారు. నెల్లూరు జిల్లాకు రూ.520 కోట్లు: నెల్లూరు జిల్లాలో 'పల్లె పండుగ' కార్యక్రమం కింద రూ.520 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పవన్‌కల్యాణ్ వెల్లడించారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉదయగిరి కోటకు చేరుకునే రహదారిని అభివృద్ధి చేస్తున్నామని, కోటను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. వలసలు తగ్గించడమే లక్ష్యం: ఉదయగిరి ప్రాంతం నుంచి వలసలు తగ్గించాలనే ఉద్దేశంతోనే ఇక్కడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. గత రెండేళ్లలో పల్లె పండుగ, జల్‌జీవన్ మిషన్ ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గ్రామాల్లో రహదారులు, మినీ గోకులాలు, ఫామ్‌పాండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మారుమూల తండాలకు సైతం రహదారి సదుపాయం కల్పించామని పేర్కొన్నారు. 'అమరజీవి జలధార' ద్వారా పలు ప్రాంతాలకు తాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ బలోపేతం: వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు కనీస నిధులు కూడా ఇవ్వలేదని పవన్‌కల్యాణ్ విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేశామని తెలిపారు. పల్లె పండుగ 1.0, 2.0 కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామన్నారు. పల్లె పండుగ 3.0లో చేపట్టే పనులు పూర్తయ్యాక ఉదయగిరి రూపురేఖలు మారిపోతాయని పవన్ అన్నారు.

యురేనియం శుద్ధి నిలిపేతకు అంగీకారం..అణు కార్యక్రమంపై మెట్టు దిగిన ఇరాన్?

మొదటి పేజీ తరువాయి

అయితే, అమెరికా ఆంక్షలను సడలించి, స్తంభింపజేసిన తమ ఆస్తులను విడుదల చేయడానికి అంగీకరిస్తేనే తాము యురేనియం శుద్ధి నిలిపివేస్తామని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ సౌదీ అధికారిక మీడియా సంస్థ అల్-హదత్ నివేదించింది. ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమ వుతున్నప్పటికీ.. మధ్యవర్తిత్వం వహిస్తోన్న ఖతార్, పాకిస్థాన్‌లు చర్చలను పునరుద్ధరించే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. ఇదే సమయంలో ఇరాన్ తన అణు కార్యక్రమంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటేనే ఆ దేశంపై ఉన్న ఆంక్షలు సడలించడానికి, స్తంభింపజేసిన వారి నిధుల విడుదలకు తాను సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నట్లు అమెరికా అధికారులను ఉటంకిస్తూ 'యాక్సియస్' నివేదిక పేర్కొంది. అయితే, ఆంక్షలను సడలించే ముందు టెహ్రాన్ అణ్వాయుధ కార్యక్రమంపై స్పష్టమైన, గ్యారెంటీతో కూడిన హామీ ఇవ్వాలని ట్రంప్ యంత్రాంగం పట్టుబడుతోందని తెలిపింది.

యురేనియం తరలింపునకు ఓకే

అటు, ఇరాన్ సైతం హర్మూజ్ జల సంధి తెరవడం, అమెరికా దిగ్బంధనం ముగింపు, ఆంక్షల సడలింపునకే తొలి ప్రాధాన్యత ఇస్తోంది. ఇరు దేశాల మధ్య శాంతి చర్చల్లో అణు కార్యక్రమం, ఆంక్షలు కీలకంగా మారినట్టు నివేదికలు సూచిస్తున్నాయి. ఆంక్షలు సడలింపు, హర్మూజ్ జల సంధి వివాదం పరిష్కారం కోసం శుద్ధి చేసిన యురేనియంలో 60 శాతం థర్డ్ పార్టీ (మూడో దేశానికి) తరలింపునకు తాము సిద్ధంగా ఉన్నట్టు గత ప్రణాళికలో ఇరాన్ ప్రతిపాదించింది. ఇటు, అమెరికా, ఇరాన్ మధ్య దౌత్యపరమైన చర్చలను పునరుద్ధరించే ప్రయత్నాలను మధ్యవర్తులు ముఖ్యంగా ఖతార్, పాకిస్థాన్‌లు తీవ్రతరం చేశాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాసీ అరాఘ్చీతో న్యూయార్క్‌లో ఖతార్ బృందం చర్చలు జరిపింది. అమెరికా అధికారులతోనూ ఈ బృందం భేటీ అయి.. ఇరాన్ డిమాండ్లను తెలియజేయనుంది. ఈ చర్చల గురించి అమెరికా అధికారి ఒకరు మాట్లాడుతూ.. నిర్మాణాత్మకంగా, సానుకూలంగా సాగుతున్నాయని తెలిపారు. అణు కార్యక్రమంపై ఇరాన్ కొంత మెత్తబడిందని ఆయన చెప్పినట్లు ఆక్సియోస్ పేర్కొంది. కానీ, ఇరు దేశాల మధ్య విశ్వసనీయత లోపించడం వల్ల అమలు ప్రక్రియపై ఇంకా అస్పష్టత కొనసాగుతోందని తెలిపింది.



హార్మూజ్ చుట్టూనే పీడముడి

అమెరికా, ఇరాన్ మధ్య చర్చల్లో ప్రపంచ చమురు రవాణాకు అత్యంత ముఖ్యమైన హర్మూజ్ జల సంధి కీలక అంశంగా మారింది. ఇరాన్ పోర్టులపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతుండగా... జల సంధిని తిరిగి తెరవడంపై ఒప్పందం కుదిరితేనే పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గి, శాంతికి మార్గం సుగమం అవుతుందని భావిస్తున్నారు. ఈ నెల మొదటి వారం నుంచి వైమానిక దాడులు కొంత తగ్గుముఖం పట్టినప్పటికీ.. పోర్టుల వద్ద ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

మహిళలను ఇళ్లలో బంధించడం సమస్యకు పరిష్కారం కాదు

మొదటి పేజీ తరువాయి



మహిళలకు మరింత భద్రత కల్పించాలని నిరసనలు చేస్తున్న విద్యార్థులు

వారిపైనే ఆంక్షలు విధించకూడదని పేర్కొన్నారు. సురక్షితమైన బహిరంగ ప్రదేశాలు ఉండాలని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళలను ఇంట్లోనే బంధించడం ఈ నేరాలకు పరిష్కారం కాదన్నారు. ఈ మేరకు రాహుల్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.

'ప్రభుత్వం ఒత్తిడి ఉన్నప్పుడే స్పందిస్తుంది'

బాధితురాలిని నిందించి, నేరస్థుడిని కాపాడే వ్యవస్థను సమూలంగా మార్చాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. మహిళలపై వేధింపులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని ఆయన యువతను కోరారు. ఎందుకంటే ప్రభుత్వం కేవలం ఒత్తిడి ఉన్నప్పుడే స్పందిస్తుందని పేర్కొన్నారు. శాంతియుత నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు అని, ఆ నిరసనలకు తాను సంపూర్ణ మద్దతు ఇస్తానని ప్రకటించారు. ఎల్ఎస్ఆర్ (లేడీ శ్రీరామ్) కాలేజీ దగ్గర్లోని పార్కుకు వాకింగ్ కోసం కోసం వెళ్లిన ఒక యువతి అత్యాచారానికి గురైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు, సోషల్ మీడియా చూస్తే బిహార్‌లో ఒక బాలికపై, యూపీలో మరొకరిపై, పంజాబ్‌లో ఇంకొకరిపై అత్యాచారం జరిగిందన్న వార్తలు కనిపిస్తున్నాయని అన్నారు. "మహిళలపై జరిగిన నేరాలకు వారిని శిక్షించడం ఆపండి. దేశవ్యాప్తంగా మహిళలు వీధుల్లో నడవడానికి భయపడుతున్నారు. వేధింపులు, అత్యాచారానికి గురవుతామని భయపడుతున్నారు. దీనికి ప్రభుత్వ సమాధానం- ఇంట్లోనే ఉండండి. ఇది పురుషాధిక్య ధోరణ తీరు: బాధితురాలిని నిందించి, నేరస్థుడిని కాపాడే వ్యవస్థ. దీనిని బద్దలు కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. మహిళలపై నేరాలకు ప్రతిస్పందనగా బహిరంగ ప్రదేశాలను సురక్షితంగా మార్చాలి. నేరాలకు పాల్పడిన వారిపై త్వరితగతిన చర్యలు తీసుకోవడంపై దృష్టి పెట్టాలి. మహిళలపై నేరాలను అరికట్టేందుకు వారిని ఇళ్లలోనే బంధించడం పరిష్కారం కాదు. దేశంలోని వీధులను సురక్షితంగా మార్చాలి. మహిళలను వేధించే పురుషుల మనస్తత్వాన్ని మార్చాలి. మహిళలపై దాడి చేసే వారిని త్వరితగతిన, ఎటువంటి మినహాయింపు లేకుండా శిక్షించడమే పరిష్కారం."

రాహుల్ గాంధీ, లోక్‌సభలో విపక్ష నేత

స్టూడెంట్స్ నిరసనలు

ఈ నెల ప్రారంభంలో దక్షిణ దిల్లీలోని ఆస్థా కుంజ్ పార్కులో 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగిన నేపథ్యంలో మహిళల భద్రత కోసం దిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు నిరసనలకు దిగారు. మొదటి నిరసన ప్రదర్శన సెప్టెంబర్ 23న జరిగింది. ఆ రోజు దిల్లీ విశ్వవిద్యాలయం, దాని అనుబంధ సంస్థలైన లేడీ శ్రీరామ్ కాలేజ్ ఫర్ ఉమెన్, మిరాండా హౌస్, గార్గీ కాలేజ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీకి చెందిన సుమారు 200 మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చారు. క్యాంపస్‌ల పరిసరాల్లో వేధింపులు, నిఘా లేమి, పోలీసు పహారా, ఇంకా విద్యాసంస్థలకు రాకపోకలు సాగించే మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసనలకు రాహుల్ మద్దతు ప్రకటించారు.

టెక్నాలజీ శక్తిని ఎవరూ మర్చిపోకూడదు - ఏ ఫైల్ స్థితి ఏంటో నేను తెలుసుకోగలను: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

నైపుణ్యాభివృద్ధిపై చర్చలు జరుగుతున్నాయి. సామర్థ్యాల పెంపునకు ఐగాట్, మిషన్ కర్మయోగి క్వాలిటీ ఫ్రేమ్‌వర్క్ భాగస్వామ్యంలో ముసాయిదా రూపొందించనున్నారు. వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలపై ప్రజంటేషన్లు నడుస్తున్నాయి. శిక్షణ సంస్థలు కేవలం కోర్సులు నిర్వహించే కేంద్రాలుగా కాకుండా ఆయా ప్రభుత్వ శాఖల పనితీరును మెరుగుపరిచేలా కార్యాచరణ రూపొందించడమే వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యంగా సాగుతోంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్‌లో ఏపీకి తొలిస్థానం దక్కగా కర్ణాటకకు రెండోస్థానం, ఒడిశాకు మూడోస్థానం లభించింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు చేతులమీదుగా సంబంధిత రాష్ట్రాల అధికారులు అవార్డులు అందుకున్నారు. ఐగాట్-కర్మయోగి పోర్టల్‌లో 2 కోట్ల కోర్సులు పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. "టెక్నాలజీ శక్తిని ఎవరూ మర్చిపోకూడదు. 3 దశాబ్దాల క్రితమే ఈ-ఆఫీస్ ప్రారంభించాం. ప్రస్తుతం రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా ప్రతీది ఆన్‌లైన్ చేశాం. భవిష్యత్ లో పని చాలా తగ్గిపోతుంది. ఇప్పటివరకు ఏ ఫైల్ స్థితి ఏంటో నేను తెలుసుకోగలను. టెక్నాలజీ వల్ల ఏడేనిమిదేళ్ల పిల్లలూ పాడ్‌కాస్ట్‌లు చేస్తున్నారు. పాడ్‌కాస్ట్‌లు చేస్తూ చిన్నపిల్లలూ డబ్బు సంపాదిస్తున్నారు. ప్రగతిని నిరోధించే అనవసరమైన నిబంధనలు అవసరం లేదు. కెపాసిటీ బిల్డింగ్‌కు ప్రధాని నరేంద్ర మోదీనే ప్రత్యక్ష ఉదాహరణ. చాయ్‌వాలా నుంచి ప్రధాని పదవికి మోదీ చేరుకున్నారు." - చంద్రబాబు, ముఖ్యమంత్రి 'ఏఐ విప్లవం, యువత ఆకాంక్షలకు అనుగుణంగా పాలనా వ్యవస్థల్లో సమూల మార్పులు రావాలి. వచ్చే 20 ఏళ్లు భారత్ అభివృద్ధికి అత్యంత కీలకం. ఈ సమయంలో ప్రభుత్వ శాఖలు, సంస్థలు ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు అధికారులు, ఉద్యోగులకు నిరంతర శిక్షణ అందితేనే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించగలం. ప్రతి ఉద్యోగి వారి కింది స్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలి. ఐగాట్-మిషన్ కర్మయోగి ద్వారా ఆన్‌లైన్ శిక్షణ అందుతోంది. మిషన్ కర్మయోగి తీసుకొచ్చిన ప్రధాని మోదీకి అభినందనలని' చంద్రబాబు పేర్కొన్నారు. "1991లో భారత్ తొలిసారిగా ఆర్థిక సంస్కరణలు చేపట్టింది. 1990 నాటికి భారత్, చైనా ఆర్థికవ్యవస్థ దాదాపు సమానంగా ఉంది. చైనా 1978 నుంచి తన సామర్థ్యాలను పెంచుకుంటూ ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరింది. ప్రస్తుతం భారత్ కంటే చైనా ఆర్థిక వ్యవస్థ ఐదు రెట్లు ఎక్కువ. భారత్‌లోనూ అపారమైన వనరులు, అవకాశాలు ఉన్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలి. జనాభా అనుకూలత మన దేశానికి చాలా పెద్ద ప్రయోజనం. నైపుణ్యం కలిగిన యువతే భారత్‌కు బలం. సరైన సమయంలో సరైన వ్యక్తి దేశానికి ప్రధానిగా ఉన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా మారే సామర్థ్యం భారత్‌కు ఉంది. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అగ్రగామి సంస్థలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారు." - చంద్రబాబు, ముఖ్యమంత్రి ఇప్పటివరకు దేశంలో జరిగిన అనేక మార్పులను చూశానని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. యూనివర్సిటీ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచానని చెప్పారు. తమ గ్రామానికి సరైన రోడ్డు, నీటి సదుపాయం ఉండేది కాదన్నారు. కరెంట్ లేని గ్రామంలో జన్మించి, విద్యుత్ సంస్కరణలు తెచ్చానని తెలిపారు. దేశంలో తొలిసారి విద్యుత్‌రంగంలో సంస్కరణలు తెచ్చానని వివరించారు. జన్ విశ్వాస్ సంస్కరణల్లో భాగంగా అభివృద్ధిని అడ్డుకునే అనవసర నిబంధనలను సరళీకరించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.



తరంగ్ శక్తి' విన్యాసాల్లో అమెరికా -35 యుద్ధ విమానాలు ఎంట్రీ- హర్షం వ్యక్తం చేసిన యూఎస్ ఎంబసీ

సెప్టెంబర్ 26-అక్టోబర్ 12 వరకు రాజస్థాన్‌లో 'తరంగ్ శక్తి' విన్యాసాలు ఈ సైనిక విన్యాసాల్లో యూఎస్‌కు చెందిన ఖ-35 యుద్ధ విమానాలు అరంగేట్రం- భారత్‌లోని అమెరికా ఎంబసీ పోస్ట్

'తరంగ్ శక్తి' విన్యాసాల్లో పాల్గొన్న అమెరికా ఖ-35 యుద్ధ విమానాలు

భారత్‌లో జరుగుతున్న 'తరంగ్ శక్తి 2026' విన్యాసాల్లో అమెరికా వైమానిక దళానికి చెందిన ఎఫ్-35ఏ లైట్నింగ్ స్టెల్త్ ఫైటర్ జెట్‌లు చరిత్రాత్మకంగా పాల్గొనడంపై ఇండియాలోని యూఎస్ ఎంబసీ హర్షం వ్యక్తం చేసింది. ఈ అధునాతన విమానం భారత గగనతలంలోలోకి అడుగుపెట్టిందని పేర్కొంది. ఎఫ్-35ఏ విమానాలు తరంగ్ శక్తి విన్యాసాల్లో భాగంగా భారత్‌లో తమ తొలి అడుగు వేస్తున్నాయని వెల్లడించింది. అదే సమయంలో ఈ విమానం అసాధారణ సామర్థ్యాలను, అలాగే భారత వైమానిక దళం (ఐఏఎఫ్), దాని మిత్ర దేశాల ఎయిర్‌ఫోర్స్‌లతో కలిసి ఇది సృష్టించే విలువైన ద్వైపాక్షిక శిక్షణా అవకాశాలను కూడా చెప్పింది. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో భారత్‌లోని యూఎస్ ఎంబసీ పోస్ట్ పెట్టింది. "అమెరికా వైమానిక దళానికి చెందిన ఎఫ్-35ఏ లైట్నింగ్ ×× స్టెల్త్ ఫైటర్ జెట్‌లు తరంగ్ శక్తి- 2026లో పాల్గొన్నాయి. తద్వారా ఈ అధునాతన విమానం భారత గగనతలంలో తొలిసారిగా కార్యాచరణలోకి దిగింది. స్టీల్త్, అధునాతన సెన్సార్లు, సమాచార భాగస్వామ్య సామర్థ్యాలను కలపడం ద్వారా ఎఫ్-35 విమానాలు భారత వైమానిక దళం, ఇతర భాగస్వాములతో కలిసి శిక్షణ పొందేందుకు కొత్త అవకాశాలను అందిస్తున్నాయి.

శారద మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల

పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్‌గా దానే అనురాధ



అనంతపురం, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

అనంతపురం నగరంలోని మొదటి రోడ్డు శారద నగరపాలక బాలికల ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా దానే అనురాధ ఎంఏ బీఈడీ, వైస్ చైర్మన్‌గా ఇమామ్ బి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ లో విద్యార్థినుల తల్లిదండ్రులు అధిక శాతం చేతులు ఎత్తి మరి వారి మద్దతును తెలియ జేయడంతో పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్‌గా అవకాశం లభించింది. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులకు ప్రధానోపాధ్యాయురాలు సుష్మ లత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేసీ, తమ నూతన పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ పేరును పది కాలాలు నిలిచిపోయేలా మంచి పనులు చేస్తామని, అందుకు ఇక్కడి ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల సలహాలు సూచనలు తీసుకోవడంతోపాటు పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు రాబట్టేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.

జెన్ ఆల్ఫా క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం

అభినందనీయం

- క్రీడా రంగాన్ని ప్రోత్సహించడంలో ఆర్‌డీటీ ఎప్పుడు ముందు ఉంటుంది
- ఆర్‌డీటీ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జేసీపీఆర్

తాడిపత్రి, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

తాడిపత్రిలో ఆర్డిటి డైరెక్టర్ మాంచో ఫెరర్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా క్రికెట్ క్రీడాకారుల అన్వేషణలో భాగంగా క్రికెట్ టాలెంట్ హంట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామ లింగారెడ్డి అధ్యక్షతన తాడిపత్రి జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జెన్ ఆల్ఫా (18 సంవత్సరాల్లోపు యువకులు) పెద్ద ఎత్తున పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నదన్నారు. ఒలంపిక్స్, ఆసియా గేమ్స్‌లలో మన భారతదేశం పేలవమైన





ప్రదర్శన తనను ఎంతగానో బాధిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌డీటీ సంస్థ తరహాలో దేశవ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి క్రీడా రంగానికి తగిన ప్రోత్సాహం అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని జేసీ ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అనంతరం ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామ లింగారెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ క్రీడాకారుడైన జేసీ ప్రభాకర్‌రెడ్డి జిల్లాలో క్రీడాభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తూ వస్తుండడం అభినందనీయమని ఆయన అన్నారు. జేసీ అస్మిత్‌రెడ్డి, పవన్‌రెడ్డిలతో తనకు చిరకాలంగా మంచి సంబంధాలు ఉన్నాయని క్రీడాకారులకు వివరించారు. ఫెరర్ తనపై ఉంచిన బృహత్తర బాధ్యతను శక్తి వంచన లేకుండా విజయవంతం చేయడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సీనియర్ క్రికెట్ క్రీడాకారులు కందన్ తనవంతుగా చల్లటి తాగునీటినిఇ క్రీడాకారులకు అందించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా ఆర్డిటి క్రికెట్ టాలెంట్ హంట్‌ను విజయవంతం చేసిన తాడిపత్రి ఇన్‌చార్జ్ కృష్ణారెడ్డిని పలువురు అభినందించారు. ఏకంగా 300 మంది క్రీడాకారులు టాలెంట్ హంట్‌లో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ రహీం, సీనియర్ క్రీడాకారులు సుధీర్ రెడ్డి, సాయి వినయ్, పీఈటి హాజీవలి, కుళ్లాయప్పలతోపాటు పెద్ద సంఖ్యలో సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత జిల్లాగా శ్రీ సత్యసాయి

- డ్రగ్స్ కట్టడికి సమగ్ర కార్యాచరణ.. ఈగల్ 1972పై విస్తృత ప్రచారం
- 'ఆపరేషన్ త్రిశూల్' పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

మాదకద్రవ్యాల మహమ్మారికి అడ్డుకట్ట వేసి శ్రీ సత్య సాయి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సమగ్ర కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. డ్రగ్స్ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టడంతోపాటు యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నివారణ, అవగాహన, సమన్వయ చర్యలపై నిర్వహించిన ఈగల్ కార్యాచరణ సమావేశంలో వారు పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు, యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు గోప్యంగా అధికారులకు చేరవేసేందుకు ఉపయోగపడే ఈగల్ 1972 ఉచిత నంబర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇందుకోసం బ్యానర్లు, కరపత్రాలు, ఇతర ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'ఆపరేషన్ త్రిశూల్' ద్వారా కఠిన చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. డ్రగ్స్ విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాతోపాటు మహిళలపై నేరాలు, రహదారి భద్రత వంటి అంశాలపై కూడా నిరంతరం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. డీ-అడిక్షన్ కేంద్రాల్లో చికిత్స పొంది సాధారణ జీవితంలోకి వచ్చిన యువకుల పరిస్థితిపై కూడా సమావేశంలో సమీక్షించారు. ప్రస్తుతం వారు ఎలాంటి వృత్తుల్లో కొనసాగుతున్నారు, వారి ఆరోగ్య పరిస్థితి



ఎలా ఉంది అనే వివరాలను ఈగల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పునరావాసం పొందిన వారు తిరిగి మాదకద్రవ్యాల బారిన పడకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధం, ప్రజల్లో అవగాహన కోసం రూపొందించిన 'ఆపరేషన్ త్రిశూల్' ప్రచార పోస్టర్లను కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఈగల్ బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు భూమిపూజ

హిందూపురం, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :



హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక నియోజకవర్గ పరిధిలో లేపాక్షి మండలం మానేపల్లి పంచాయతీ వెంకటాపురం గ్రామంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం గ్రామానికి వీబీ జీ రాంజీ నిధులతో బీటి రోడ్డు నిర్మాణం కోసం నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్ర, వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, మండల అధ్యక్షులు అభిలాష్ వెంకటలక్ష్మిల చేతుల మీదుగా వెంకటాపురం గ్రామం ప్రజల సమక్షంలో మంగళవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులను గ్రామస్తులు పూలమాలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. పూజ కార్యక్రమం అనంతరం ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. మా ఊరికి నందమూరి బాలకృష్ణ తారు రోడ్డును వేయించడం మాకు చాలా సంతోషకరంగా ఉందని మారుమూల గ్రామాలకు కూడా తారు రోడ్డులను వేయించి మంచి సదుపాయం కల్పించడం బాలకృష్ణకు సాధ్యమని సంతోషం వ్యక్తం చేశారు. జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. వెంకటాపురం గ్రామస్తులు కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు, పంచాయతీ అధికారులు, వీబీ జీ రాంజీ సిబ్బంది, ఆర్ అండ్ బి సిబ్బంది, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యమే మనిషికి శ్రీరామరక్ష

- ఢిల్లీకి చెందిన ప్రముఖ మోటివేటర్ సెహర్ హష్మీ



అనంతపురం, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

జీవితంలో మానసిక ఆరోగ్యం భాగమే మనిషికి శ్రీరామరక్ష అని లేని పక్షంలో మానవ సంబంధాలు, శారీరక ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతోందని ఢిల్లీకి చెందిన సెహర్ హష్మీ స్పష్టం చేశారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురం రూరల్ ప్రాంతంలోని రాధా స్కూల్ ఆఫ్ లర్నింగ్, కె.ఎస్.ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన మానసిక ఆరోగ్య అవగాహన సదస్సులలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్యమంటే భావోద్వేగా, మానసిక, సామాజిక శ్రేయస్సు కలిగి ఉండటం అని అన్నారు. ఇది మనం ఎలా ఆలోచిస్తాం, ఎలా స్పందిస్తాం, ఎలా ప్రవర్తిస్తామో నిర్వహిస్తుందన్నారు. మంచి మానసిక ఆరోగ్యం అంటే కేవలం మానసిక జబ్బులు లేకపోవడం మాత్రమే కాదు. భావోద్వేగ స్థిరత్వం స్వీయ అవగాహన ఆరోగ్యకరమైన సంబంధాలు వంటి సానుకూల లక్షణాలను కలిగి ఉండటమేనని ఆమె పేర్కొన్నారు. భారతదేశం తీవ్రమైన మానసిక ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని షహర్ హస్మి ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 15% వయోజన జనాభాకు క్రియాశీల చికిత్స లేదా సంరక్షణ అవసరం అవుతుందన్నారు. ముఖ్యంగా పట్టణ జనాభా లోని యువత ఈ సమస్య వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆమె తెలియజేశారు. నేను నా జీవితంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నాను. చాలా ఇబ్బందులకు గురయ్యాను. దాని నుంచి బయటపడిన తర్వాత నాలాంటి యువత, విద్యార్థులు ఎంతోమంది ఇలాంటి సమస్యలతో బాధ పడుతుంటారని గ్రహించానని ఆమె వెల్లడించారు. తనలా మానసిక రుగ్మతలతో బాధపడుతూ నిర్లక్ష్యం వహించే వారికి, మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించే కార్యక్రమాలను తాను గుర్తించినట్లు చెప్పారు. మానసిక రుగ్మతలతో ఏదో ఒక సమస్యతో సతమతమయ్యే వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంలో భాగంగానే తాను టూ వీలర్ బైక్ లో ఏడుగురు సభ్యులతో కూడిన మా బృందం దేశమంతా అనేక రాష్ట్రాలలో పర్యటిస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అనంతపురం నగరానికి రావడం జరిగిందని తెలియజేశారు. సమస్యను సమస్యగా చూడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని అప్పుడే మానసిక సమస్య మన దరి చేరదని ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు తెలియజేశారు. జెవివి సీనియర్ నాయకులు రాజమోహన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి, ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ పి.ప్రసూన, రాధా స్కూల్ ఆఫ్ లర్నింగ్ కరస్పాండెంట్ ఎం.శ్రీదేవి ప్రిన్సిపాల్ వి.జయచంద్ర, జెవివి జిల్లా నాయకులు సాకే భాస్కర్, శ్రీనివాసరావు, ప్రసాద్ రెడ్డి, రామిరెడ్డి, నానీల నాగేంద్ర, బాబ్జాన్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం. ధనలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం



చిలమత్తూరు, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

మండల పరిధి లోని సోమగట్ట ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషి రిటైర్డ్ ప్రధానో పాధ్యాయు డును స్థానిక టీడీపీ నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు మంగళవారం ఘనంగా సత్కరించారు. హిందూపురం నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు పి.తిప్పారెడ్డి, ఎంఈఓలు ఎస్.హనుమంతరెడ్డి, సల్మాన్ రాజు, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సోమ ఘట్ట పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత పాఠశాల అభివృద్ధికి మాజీ ప్రధానోపాధ్యాయులు శంకర్‌రెడ్డి చేసిన కృషిని కొనియాడారు. ఆయన ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన సమయంలో పాఠశాల స్టేజ్, వంట గది, నూతన మరుగుదొడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టి, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేసినందుకు ఈ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, నాయకులు డి.రంగప్ప, వై. రామాంజినేయులు, ఎన్.అంజి తదితర నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మడకశిరలో యువతకు ఉద్యోగ భరోసా

- జాబ్ మేళాతో కొత్త ఆశలు



మడకశిర, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

మడకశిర ప్రభుత్వ ఎస్‌వైటీఆర్ డిగ్రీ కళాశాలలో వివిధ ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన వివిధ ఉద్యోగాలకు ఎంపికైన నిరుద్యోగ యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాస్ మూర్తి, వివిధ కంపెనీల మేనేజర్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, వివిధ కంపెనీల మేనేజర్లు పాల్గొన్నారు. కింల్, ఎల్ఐసీ, బెల్, ఫాస్కాన్, ఫైన్ టూల్, లిమ్స్, టాటా కన్స్ట్రక్షన్, కియా అనుబంధం సంస్థలు జాబ్ మేళాలో పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఎంపికైన యువతకు వారు అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్సీకి శాలువా కప్పి సన్మానించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.

20 ఏళ్ల సమస్యకు కేవలం 3 నెలల్లోనే శాశ్వత పరిష్కారం



- పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- రూ.73.95 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ
- కూటమి ప్రభుత్వంతో గ్రామీణ ప్రాంతాలకు కొత్త వెలుగు
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

20 ఏళ్ల సమస్యకు కేవలం 3 నెలల్లోనే పరిష్కారం చూపించామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా రుద్రంపేట పంచాయతీ చంద్రబాబునగర్ లోని చైతన్య కాలనీలో నూతన సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. 73.95 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మారిపోతున్నాయని.. పల్లెలకు కొత్త వెలుగు వచ్చిందన్నారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి మొత్తం రూ.2.35 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. వీటితో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, శరవేగంగా అడుగులు వేస్తోందన్నారు. మూడు నెలల క్రితం చైతన్య కాలనీకి పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం వచ్చినప్పుడు, స్థానిక ప్రజలు తమ కాలనీలో రోడ్లు లేక పడుతున్న ఇబ్బందులను మా దృష్టికి తెచ్చారన్నారు. గత 20 ఏళ్లుగా ఇక్కడ రోడ్డు సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారని.. ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం.. కేవలం 3 నెలల స్వల్ప వ్యవధిలోనే నిధులు మంజూరు చేయించి, నేడు ఇక్కడ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఈ చైతన్య కాలనీ స్వల్ప వర్షాలకే ముంపునకు గురయ్యేదని, ఇప్పుడు కొత్తగా సీసీ రోడ్లతోపాటు పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను కూడా నిర్మిస్తున్నందున ఆ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన వివరించారు. ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందంటూ పల్లె పండుగ ప్రాధాన్యతను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, టిడిపి నాయకులు కోనంకి భక్తవత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, వెంకటరాముడు, కొత్తకోట ఖాసీం, ఎస్ఎం భాష, పెద్దన్న, దబ్బర నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీవీకేకేలో యువతుల కోసం పీసీఓడీ అవగాహన



అనంతపురం, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

పాలీసిస్టిక్ ఓవరీ డిసీజ్ (పీసీఓడీ)పై యువతులలో అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులను ప్రోత్సహించడం అనే లక్ష్యంతో పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని మహిళా సాధికారత విభాగం యువతుల కోసం ఒక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా మహిళా సాధికారత విభాగం కన్వీనర్ వై.మమత మాట్లాడుతూ.. పీసీఓడీ పైన విద్యార్థులు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను వివరిస్తూ, పీసీఓడీకి గల కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, ఒత్తిడి నిర్వహణ, సకాలంలో వైద్యుడిని సంప్రదించడం యొక్క ప్రాముఖ్యత వంటి ముఖ్యమైన అంశాలను వివరించారు. తదుపరి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనంతపురంలోని శ్రీ శ్రీకర హాస్పిటల్స్‌కు చెందిన గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ చిత్తా లక్ష్మితో మాట్లాడి, పీసీఓడీ, మహిళల ఆరోగ్యానికి సంబంధించిన వివిధ అంశాలపై స్పష్టత కోరారు. ఈ కార్యక్రమం విలువైన సమాచారాన్ని అందించడంతోపాటు, ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులను అలవర్చుకోవడానికి విద్యార్థులను ప్రోత్సహించారు. యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.దీప్తి జోర్ధన, పరిపాలనా అధికారి డాక్టర్ కె.మనోహర్ రెడ్డి పాల్గొని, విద్యార్థులలో ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడానికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన మహిళా సాధికారత సెల్ యొక్క ప్రయత్నాలను అభినందించారు. విద్యార్థులు, అధ్యాపక సభ్యుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ప్రపంచ గుండె దినోత్సవంపై అవగాహన

బొమ్మనహాల్, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :



ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో ప్రజలకు గుండె ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ మనం నిద్రిస్తున్న సమయంలోనూ నిరంతరం పనిచేసే గుండెను ఆరోగ్యంగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. గుండె మన జీవితానికి ఆధారమని, గుండె ఆరోగ్యంగా ఉంటే జీవితం మరింత ఆరోగ్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉండటమే జీవితంలో గొప్ప సంపద అని, అందువల్ల గుండెను పదిలంగా కాపాడుకోవాలని సూచించారు. ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు నడక అలవాటు చేసుకోవాలని తెలిపారు. పొగతాగడం, మద్యపానం పూర్తిగా మానుకోవాలని సూచించారు. మానసిక ఒత్తిడికి దూరంగా ఉంటూ తగినంత నీరు తాగాలని, రోజుకు కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలని వివరించారు. గుండె ఆరోగ్యానికి హాని కలిగించే ఉప్పు అధికంగా తీసుకోవడం, మానసిక ఒత్తిడి, మద్యపానం, పొగతాగడం, నిశ్చల జీవనశైలి, అధిక చక్కెర వంటి వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధ్యస్థాయి ఆరోగ్య ప్రదాత నాగమణి, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశా కార్యకర్తలు ఈరమ్మ, లక్ష్మి, హరిత, లక్ష్మి తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై కొరడా ఝళిపించిన అధికారులు

- పాఠశాలల వద్ద భద్రతా చర్యలు వేగవంతం
- ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి
- ప్రమాదాలపై శాస్త్రీయ విశ్లేషణకు ఆదేశాలు



పుట్టపర్తి, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

జిల్లాలో రహదారి ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు అధికారులు కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ వేగ నిరోధకాలు, హెచ్చరిక బోర్డులు, రహదారి గుర్తులు ఏర్పాటు చేయడంతోపాటు పాఠశాలల పరిసరాల్లో విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని చిన్న సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించి జిల్లాలో రహదారి భద్రతపై విస్తృతంగా సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిని శాఖల వారీగా పరిశీలించిన అధికారులు.. పంచాయతీ రహదారులు ప్రధాన రహదారులు, జాతీయ రహదారులతో కలిసే ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి వేగ నిరోధకాలు, హెచ్చరిక బోర్డులు, రహదారి గుర్తులు ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల సమీపంలో సుమారు 306 ప్రాంతాల్లో రహదారి గుర్తులు, వేగ నిరోధకాలు, హెచ్చరిక సూచికలు తదితర భద్రతా చర్యలు చేపట్టాల్సి ఉందని విద్యాశాఖ అధికారులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఆయా ప్రాంతాల్లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రహదారి ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ప్రమాదాల సమగ్ర నివేదిక వ్యవస్థలో నమోదు చేసి, ప్రతి ప్రమాదానికి గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించాలని ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. ప్రమాదం ఎలా జరిగింది, ఎంత తీవ్రతతో జరిగింది, ప్రమాదానికి దారితీసిన ప్రధాన కారణాలేమిటనే అంశాలను సమగ్రంగా పరిశీలించి భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు ఇతర శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాద వివరాలను సకాలంలో నమోదు చేయాలని సూచించారు. జాతీయ రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే విధంగా వాహనాలను అనధికారికంగా నిలిపివేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి 40 కిలోమీటర్లకు గస్తీ వాహనాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు జాతీయ రహదారుల అధికారులు తెలిపారు. జాతీయ రహదారి 44పై సోమందేపల్లి, కోడికొండ ప్రాంతాల్లో అత్యవసర వైద్య వాహనాలు, గస్తీ వాహనాల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నట్లు వివరించారు. రహదారి ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులు అధికంగా గాయపడుతున్న నేపథ్యంలో హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్, ఎస్పీ ఆదేశించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు ప్రమాణాలకు అనుగుణమైన హెల్మెట్ ధరించేలా విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నిబంధనల అమలుపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై జిల్లావ్యాప్తంగా 780 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. వీటిలో 27 మందికి న్యాయస్థానం ద్వారా జైలు శిక్ష పడిందని, సుమారు రూ.68 లక్షల జరిమానా వసూలు చేసినట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన వేగ నిరోధకాలు, రహదారి గుర్తులు, ఇతర భద్రతా చర్యలు చేపట్టినట్లు సంబంధిత అధికారులు సమావేశంలో వివరించారు. అన్ని శాఖల సమన్వయం, సహకారంతో జిల్లాలో రహదారి ప్రమాదాలు, ప్రాణనష్టాన్ని తగ్గించగలిగామని ఎస్పీ పేర్కొంటూ అధికారులను అభినందించారు. ఇకపై కూడా పోలీసు, రవాణా, రహదారులు-భవనాలు, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖలతోపాటు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి రహదారి భద్రతను మరింత పటిష్టం చేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుజరాత్ తరహాలో ప్రతి ఇంట్లో ఒక చిన్న తరహా పరిశ్రమ రావాలి

- ఎంఎస్ఎంఈ పరిశ్రమల వృద్ధి వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- హోటల్ అలెగ్జాండర్లో కార్యక్రమం.. పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా
- ఎంఎస్ఎంఈలో మహిళా పాదుపు సంఘాల ప్రాధాన్యత ఇస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలు ప్రోత్సహిస్తుందన్న ఎంపీ అంబికా





అనంతపురం, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

గుజరాత్ తరహాలో ప్రతి ఇంట్లో ఒక చిన్న తరహాలో.. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో గల అలెగ్జాండర్ హోటల్ నందు నిర్వహించిన చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల వృద్ధి వర్క్‌షాప్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ డైరెక్టర్లు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడి యువతకు ఉపాధి లభించాలన్నా, అభివృద్ధి చెందాలన్నా పారిశ్రామిక ప్రగతి చాలా అవసరమని స్పష్టం చేశారు. గుజరాత్ రాష్ట్రంలో ప్రతి ఇంట్లోనూ పనులు చేసుకుంటూనే ఒక చిన్న తరహా పరిశ్రమను నడుపుతుంటారని, అలాంటి సరికొత్త పారిశ్రామిక వ్యవస్థ అనంతపురం జిల్లాలో కూడా రావాలని ఆకాంక్షించారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికీ ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉండాలనే ఉద్దేశంతో ఐటీ రంగాన్ని ప్రోత్సహించి, హైటెక్ సిటీని నిర్మించారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే విజన్‌తో ప్రతి ఇంటి నుంచి ఒక ఇంటర్‌ప్రెన్యూర్ రావాలన్నదే సీఎం చంద్రబాబు ముఖ్య లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు అనంతపురం నగరంలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేశామని, ఈ పనులు దాదాపు పూర్తయ్యాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇక్కడ పరిశ్రమలు స్థాపించే వారికి ప్రభుత్వ పరంగా రాయితీలు ఇస్తున్నట్లు ప్రకటించారు. విద్యుత్ కనెక్షన్లు, ఇతర వసతుల విషయంలో ఎంఎస్ఎంఈలతో పాటు మీడియం స్కేల్, లార్జ్ స్కేల్ పరిశ్రమలకు కూడా సబ్సిడీలు ఉంటాయని చెప్పారు. ముఖ్యంగా మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ, స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక రంగంలో ముందడుగు వేయాలని, వారికి ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు, ప్రాధాన్యత ఉంటాయన్నారు. రాయలసీమ ప్రాంతానికి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడులు వస్తున్నాయని, గతంలో కియా మోటార్స్ సంస్థ ద్వారా దాదాపు 50వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని వివరించారు. ఇప్పుడు అదే పంథాలో సుమారు లక్ష కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో మరొక పెద్ద పరిశ్రమను ఈ ప్రాంతానికి తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాను పారిశ్రామికంగా నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి, ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలకు పెద్దపీట వేస్తున్నాయన్నారు. రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధికి ఎన్నో అనుకూలతలు ఉన్నాయని, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో యువతకు, మహిళలకు సరికొత్త ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు, రాయితీలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బ్యాంకు రుణాల మంజూరులో కానీ, సబ్సిడీల విషయంలో కానీ స్థానిక పారిశ్రామికవేత్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలి



అనంతపురం, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం పట్టణంలోని అలెగ్జాండర్ హోటల్ నందు ఔత్సాహిక పరిశ్రామికవేత్తలకు 'ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త' వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి ప్రతి ఒక్కరిని లక్ష్యాధికారులుగా చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనేక వనరులు ఉన్నాయని యువత వీటిని సద్వినియోగం చేసుకొని తమకు అనుకూలమైన పరిశ్రమలు స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. పరిశ్రమలు స్థాపించే వారికి ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తుందని ప్రభుత్వ రాయతీలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ప్రతి కుటుంబంలోని యువతీ యువకులు ముందుకు వచ్చి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలన్నారు. డిఆర్‌డిఏ, మెప్మా పరిశ్రమల శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి ఏడాది ఐదు లక్షల మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ లక్ష్యాన్ని నెరవేర్చే విధంగా నిరుద్యోగ యువత ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపించి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. యువత పరిశ్రమలు స్థాపించేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు, ప్రతి కుటుంబం ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోంది. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడటంతోపాటు, అవకాశాలను సృష్టించే స్థాయికి ఎదగాలి. మన చుట్టూ ఉన్న స్థానిక అవసరాలు, ప్రజల సమస్యలు, మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను గుర్తించి వాటికి అనుగుణంగా వ్యాపార రాలను ప్రారంభిస్తే మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ముఖ్యంగా ఎంఎస్ ఎంఈ రంగంలో యువతకు, మహిళలకు అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం అంది స్తున్న ప్రోత్సాహకాలు, పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావాలి. అనంతపురం జిల్లాలో అరటి, టమాటా, వివిధ రకాల పండ్లు వంటి వ్యవసాయ ఉత్పత్తుల కు మంచి అవకాశాలు ఉన్నాయి. వీటిని విలువ ఆధారిత ఉత్పత్తు లుగా మార్చి, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ రంగాల్లో పరిశ్రమలను ఏర్పా టు చేసి, దేశీయ మార్కెట్‌తోపాటు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగు మతులు చేసే స్థాయికి మన యువ పారిశ్రామికవేత్తలు ఎదగాలి. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మార్కెటింగ్, ఈ-కామర్స్, డిజిటల్ షాపింగ్ వంటి అవకాశాలను ఉపయోగించుకుని మన ఉత్పత్తులను విస్తృత మార్కెట్‌కు తీసుకెళ్లాలి. అలాగే ఎమ్మెల్యే దగ్గు పాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ముందు కు వెళుతుందన్నారు. దీంతో ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త వర్క్ షాప్ నిర్వహించి యువతకు పరిశ్రమలపై అవగాహన కల్పిం చడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని తమకు అనుకూలమైన పరిశ్రమల స్థాపించేం దుకు ముందుకు వెళ్లాలన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికి ఒక సాఫ్ట్వేర్, ఇంజనీర్ ఒక హార్వేర్ ఇంజనీర్ తయారు చేయాలనే ఉద్దేశంతో హైదరాబాదును హైటెక్ సిటీగా అభివృద్ధి చేసి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా నేడు ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అనంతపురంలో కియా పరిశ్రమ ఏర్పాటుచేసి తద్వారా 50వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని ఒక పరిశ్రమ ఏర్పాటు చేస్తే దానికి అనుబంధంగా అనేక రకాల స్మాల్ ఇండస్ట్రీస్ వస్తాయన్నారు. దీంతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయి అభివృద్ధి చెందుతుందన్నారు. గుజరాత్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక చిన్న పరిశ్రమ ఉంటుందని దీంతో గుజరాత్ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందిందన్నారు. మన అనంతపురం జిల్లా వాసులు గుజరాత్ ను ఆదర్శంగా తీసుకొని ఇక్కడ స్వయం సహాయక సంఘ సభ్యులు చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, ఎంఎస్ఎంఈ కోఆర్డినేటర్ నాగకుమారి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ వెంకటనారాయణ, ఏపీఐఐసీ డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేష్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండయ్య, హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు, డీఆర్‌డీఏ పీడీ శైలజ, జిల్లా వ్యాపారవేత్తలు, పారిశ్రామిక అధికారులు, సిబ్బంది, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఎస్ఎంసీగా మళ్లీ ఎన్నికైన జగదీష్

గుడిబండ సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :



మడకశిరలో ఉన్న గుడిబండ ఎంజేపీ పాఠశాలలో మంగళవారం జరిగిన ఎస్ఎంసి ఎన్నికల్లో ఇంతకు ముందు ఉన్న జగదీష్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు మళ్లీ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఆయన గత రెండున్నర ఏళ్లుగా పాఠశాలకు చేసిన సేవలను, విద్యార్థుల పట్ల ఉన్న ప్రేమ అనురాగాలను గుర్తించి జగదీష్‌ను మళ్లీ ఎస్ఎంసి చైర్మన్గా ఎన్నుకోవడం జరిగింది. వైస్ చైర్మన్గా గీతాంజలి, సభ్యులుగా తిప్పేస్వామి, మల్లేష్, జయలక్ష్మితోపాటు 20మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

కేంద్ర ఎన్నికల సంఘం తీరు పై ప్రజా ఆందోళనకు సన్నద్ధం

- ఓటు భద్రతపై పెద్దఎత్తున ప్రజా ఉద్యమశీ నకు శ్రీకారం
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి



మడకశిర, సెప్టెంబర్ 29, దరువు న్యూస్ :

కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై ప్రజా ఆందోళనకు సన్నద్ధం కావాలని, ఓటు హక్కు భద్రతపై పెద్ద ఎత్తున ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టనున్నట్లు మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి స్పష్టం చేసారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ సమావేశం అనంతరం అయన మీడియాతో మాట్లాడారు. ఓటు భద్రత, సక్రమమైన ఓటర్ల జాబితా అనే ఏకైక అంశం పై సమావేశంలో చర్చ జరిగిందన్నారు .ఓటు హక్కుకు భద్రత లేకపోతే ప్రజాస్వామ్యం, రాజ్యాంగం నవ్వుల పాలవుతుందన్నారు. ఓటు భద్రత పై దేశంలోని ప్రజలను అప్రమత్తం చేస్తూ, పూర్తి అవగాహన కల్పించేలా దీర్ఘకాలం క్షేత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ అధిష్టానం నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ప్రదానంగా ఎన్నికల సంఘాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్న అంశంపై చర్చించినట్లు అయన వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం పనితీరు, ఓటు చోరి ఏ విధంగా జరుగుతుందో, ప్రజాస్వామ్యం ఏ విధంగా కూని అవుతుందో చర్చించడం జరిగిందన్నారు. ఈవీఎంలు రద్దు కావాలని, పేపర్ బ్యాలెట్ విధానంలో ఎన్నికలు జరగాలన్నారు. 2025 జూన్ తర్వాత ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా రూపొందించిన ఓటర్ల సవరణ జాబితాను రద్దు చేయాల్సిందిగా పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని పార్టీ డిమాండ్ చేయడం జరిగిందన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో బాధ్యతలు నిర్వర్తించేలా ప్రజా ఉద్యమం చేపట్టేందుకు సమావేశంలో నిర్ణయించినట్లు అయన తెలిపారు. దేశంలో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారని, ఇది క్షమించరాని నేరమని అయన తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. ఏపీలోనే 44 లక్షల ఓట్ల తొలగించారన్నారు.ఇవన్నీ పేద వర్గాలు, నోరులేని వారివికావడం దురదృష్ట కరమన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసే వారి ఓట్లను తొలగిస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. రాహుల్ గాంధీ చాలా రోజుల నుంచి కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై పోరాటం చేస్తున్న విషయాన్ని అయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ అధినేత పార్లమెంట్ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని సమావేశంలో కృతజ్ఞతలతో అభినందించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ వ్యవహార శైలి పై మొదట రాహుల్ గాంధీ మాట్లాడితే అందరూ తేలిగ్గా తీసుకున్నారని అయన గుర్తు చేశారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను ఎన్నుకునే ఉన్నతస్థాయి కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించారని ఇది ప్రజాస్వామ్యంకు గొడ్డలిపెట్టునన్నారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకునే ఆస్కారం లేకుండా మోడి ప్రభుత్వం నిబంధనలను సవరించి, భద్రతను కల్పించడంపై ఈ సమావేశంలో చర్చ జరిగిందన్నారు. ప్రధాని మోడి, హోమ్ మంత్రి అమిత్‌షా కు ప్రజలపై విశ్వాసం, నమ్మకం తొలగిపోవడంతోనే కేంద్ర ఎన్నికల సంఘంను అడ్డం పెట్టుకొని అధికారం సాధించి అనుభవిస్తున్నారన్నారు. దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు.వారు ప్రభుత్వంలో ఉండేందుకు అర్హులు కాదని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పష్టం చేసిందని రఘువీరారెడ్డి వివరించారు.

Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.